# మీ థైరాయిడ్
# గురించి తెలుసుకోండి



**డా॥ అశోక్ వెంకటనర్సు** MD, DM,
ఎండోక్రైనాలజీ వైద్య నిపుణులు
సంజీవని థైరాయిడ్, షుగర్ & హార్మోన్స్ క్లినిక్
కొంపల్లి, హైదరాబాద్

ఎమెస్కో

# విషయసూచిక

**పాఠ్యాంశాలు :**


1. పుస్తకం చదివే ముందు వీటి గురించి తెలుసుకోండి
2. పరిచయం
3. థైరాయిడ్ గ్రంథి ఎలా పనిచేస్తుంది?
4. థైరాయిడ్ గ్రంథి మన శరీరానికి ఏ విధంగా సహాయపడుతుంది?
5. అయోడిన్ యొక్క పాత్ర
6. జీవితం మొదటి దశలో థైరాయిడ్ ప్రాముఖ్యత
7. థైరాయిడ్ సమస్యల రకాలు
8. థైరాయిడ్ సమస్యలు తెలుసుకోవడానికి అందుబాటులో ఉన్న పరీక్షలు
9. హైపోథైరాయిడిజమ్ (తక్కువగా పనిచేసే థైరాయిడ్) గురించి మనం తెలుసుకోవాల్సిన విషయాలేంటి?
10. హైపర్ థైరాయిడిజమ్ (ఎక్కువగా పనిచేసే థైరాయిడ్) గురించి మనం తెలుసుకోవాల్సిన విషయాలేంటి?
11. థైరాయిడైటిస్ అంటే ఏంటి?
12. థైరాయిడ్‌లో గల గడ్డలు లేదా కణతులు గురించి ఏ విషయాలు తెలిసి వుండాలి?
13. థైరాయిడ్ శస్త్ర చికిత్స (ఆపరేషన్) గురించి తెలుసుకోవాల్సిన అంశాలేంటి?
14. రేడియో అయోడిన్ థెరపి అంటే ఏంటి? ఈ చికిత్స ఎంతవరకు క్షేమం?
15. నా థైరాయిడ్ సమస్య శాశ్వతమా...?
16. ఆహారం మరియు థైరాయిడ్

17. గర్భధారణ మరియు థైరాయిడ్
18. డయాబెటిస్ మరియు థైరాయిడ్
19. థైరాయిడ్ సమస్య ఉన్నప్పటికీ ఆరోగ్యంగా ఉండడం ఎలా?

# 1. ఈ పుస్తకం చదివే ముందు ఈ విషయాలను గురించి ముందుగా తెలుసుకోండి

మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు థైరాయిడ్ సమస్య ఉందని తెలిసిన తరువాత ఆందోళన చెందకుండా మనోధైర్యంతో ఉండండి. సరైన విధంగా చికిత్స తీసుకుంటూ మీ సంబంధిత వైద్యుని పర్యవేక్షణలో ఉంటే థైరాయిడ్ సమస్య ఉన్నప్పటికీ మిగతా వారి మాదిరిగానే ఆరోగ్యంగా, ఆనందంగా జీవితాన్ని గడపవచ్చు.

థైరాయిడ్‌పరంగా మంచి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన జీవితం మనది అవుతుంది.

*ఇక వివరాలలోకి వెళదాం...*

**1. థైరాయిడ్ గ్రంథి :** మనదేహంలో ముఖ్యమైన అవయవాలలో ఒకటి. థైరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. మెడలో ముందు భాగంలో ఉంటుంది. ఇది మనదేహంలో, ముఖ్యమైన జీవక్రియలను హార్మోన్ల ద్వారా కొనసాగిస్తుంది.

**2. హార్మోన్ :** వినాళ గ్రంథుల నుండి ఉత్పత్తి అయ్యే ముఖ్యమైన రసాయన పదార్థం దేహంలోని ముఖ్యమైన క్రియలను నిర్వర్తించడంలో తోడ్పడుతుంది.

**3. పిట్యూటరీ గ్రంథి :** వినాళ (ఎండోక్రైన్) గ్రంథులన్నింటికి గురువు లాంటిదని చెప్పవచ్చు. మిగతా ముఖ్యమైన ఎండోక్రైన్ గ్రంథులు